# లయన్ టేమర్

జానకిరాజ్

'వితవుట్ లవ్
దేర్‌లైస్ నథింగ్
బట్ ద పాషన్‌లెస్ డస్క్ఆఫ్‌ద వింటర్.'

అందమైన వాటర్ ఫాల్స్... చూపులకు సైతం సుగంధాల్నందించే మహత్తున్న వింతపూలను పూయిస్తూ... వైల్డ్‌వెజిటేషన్...

ఆ వాల్ డెకొరేటివ్‌నీ, అక్కడమర్చిన ఆడపిల్లలాగే భావస్ఫోరకంగా ఆ క్రింద వ్రాసిన లైన్స్ని గమనిస్తూ... ఎంతసేపున్నాడో అతనికే తెలీదు.

గదంతా పరచుకున్న బెడ్‌ల్యాంప్ లేతవెలుగు. వయసుల గుసగుసల్నాస్వాదిస్తూ ప్రణయవేదికలా ముచ్చటగొలిపే లినెన్తో డబుల్‌బెడ్.

తలవంచి గుండెల్లో గువ్వలాదూరిపోయి నిద్రో తున్న ఆమెని చూస్కున్నాడు.

తనొక్కడికే చెందిన అమూల్యమైన నిధిని తనివితీరా చూస్కుంటున్నంతగా గుండెనిండి పోయింది.

ఆ పడగ్గదే ఓ అద్భుతం. దానిక్కూడా పరిపూర్ణ తనిచ్చే గొప్ప సీనిక్‌స్పాట్‌లా ఉందామెప్రెజెన్స్.

ఆమెని తొలిసారిగా చూసింది మొదలు... అతనికి కలతనిద్రే.

కారణం మొదట్లో అర్థ మయ్యేదికాదు. ఇప్పుడు తెలిసొస్తోంది.

తనకు తెలీకుండానే మనసుబెంగగా ఆమెకోసం వెతుక్కుంటుందనీ ఆమెని చూడకుండా...

చూసి తాకకుండా ఉండలేడనీ...

ఆమెని జీవితానికి పరిచయం చేసిన రోజుల్ని ఆస్వాదించేందుకు గతంలోకి పరుగులు తీసిందతని మనసు.

★ ★ ★

"మే ఐ కమిన్సర్..."

ఫోన్లో ముఖ్యమైన బిజినెస్ ట్రాన్సాక్షన్స్ డీల్ చేస్తోన్న వాడల్లా అనుకోకుండా ఎదురైన ఇంటరప్షన్కి విసుగ్గా తలెత్తాడు.

అంతే...

ఆ తర్వాత తను అటెండవుతోన్న ఇంటర్నేషనల్ కాల్ ప్రాముఖ్యతా... ఆ ప్రిస్టేజియస్ ఎంటర్ ప్రెన్యూర్కి యం.డి.గా హోదా... సర్వం మర్చిపోయి కొన్ని క్షణాల పాటు అలా చూస్తూండి పోయాడు.

తుమ్మెదల ఝుంకారనాదం తర్వాతా...

గండుకోయిలల కుహూరవాల తర్వాతా...

తటిల్లతలు కన్పిస్తాయనే విషయం అనుభవం లోకి రాక ఓ క్షణం అతని తల గిర్రున తిరిగింది.

అప్పుడే...

అతన్నీ లోకానికి తెస్తూ... ఇంటర్‌కం మోగింది.

అవతలి వ్యక్తి చెప్పింది వింటూ ఊ కొడ్తుండి పోయాడు.

'సో... మౌంటెన్ ఫీచర్సును కళ్ళకి కట్టే ఈ పిల్ల తన పర్సనల్ సెక్రెట్రీ అన్నమాట.'

తన్నించుకోకుండానే వెళ్ళి పీక్స్... వేలీస్... ప్లాటూస్‌లో పర్యటిస్తున్నట్టయ్యింది అతని పని.

"కంపెనీ వ్యవహారాలకి సంబంధించినంత వరకూ అతను పరమ నిఖార్సయిన మనిషి.

ఓ బిజినెస్ ఎగ్జిక్యూటివ్‌గా పనిలో ఎలాంటి అంతరాయాల్నీ... అవాంఛనీయ సంఘటల్నీ అస్సలు క్షమించడు.

అందుకే లేడీ సెక్రెట్రీలను పొరపాట్నకూడా ప్రిఫర్ చెయ్యడు.

"కంపెనీ సెలెక్షన్ బోర్డ్‌లో టాపర్‌గా వచ్చిందీమె. మీ అభిప్రాయం తెలుసుకునే ఉద్దేశ్యంతో అపా యింట్ మెంటిచ్చి మీ ఛేంబర్కి పంపించాం" అని ఇంటర్‌కం సారాంశం.

ఆ ప్రకారమే.. నింపాదిగా ఆమెని చూడ్డం మొదలెట్టాక తన పొలసీకొస్తా ... పసిఫిక్‌లో పడి గిలగిలా కొట్టుకుంటూ అట్టడుక్కి చేరుకున్న ఫీలింగ్.

ఇన్‌గ్రిడ్ బెర్గ్‌మన్‌లోని క్లాసికల్ లుక్స్...

రీటా హేవర్త్‌లో ఊరే ఎలిగెన్స్...

వీటన్నిటికీ ఫైనల్ టచ్‌లా నిలువెల్లా వెల్లివిరు స్తోన్న భారతీయత...

'మార్వలెస్' అనుకున్నాడు.

'ఇంత గొప్ప కాంబినేషన్తో వైటల్‌స్టాటిస్టిక్సున్నా యని తెలిస్తే అటు వార్నర్ బ్రదర్స్... ఇటు ట్వంటీయత్ సెంచరీ ఫాక్సూ... పోటీపడి మాకంటే మాకని విరగదన్నుకు చావవూ...' పైకే గొణుక్కున్నాడు.

ఆ కంపెనీ వ్యవహారాల్నీ...

యం.డీ.గా బాధ్యతల్నీ

ఆ ఫార్మల్ వార్డ్‌రోబ్‌నీ... తాత్కాలికంగా వదిలేసి...

పర్సనల్ లైఫుని గమనిస్తే....

ఇక్షుదండాన్ని ఇంట్లో మర్చిపోయి ఇష్టారాజ్యంగా తిరుగుతోన్న వలరాజులా ఉంటాడు.

గొప్పఫ్లర్ట్.

'వాన్నాహేవెలిటిల్ పీసాఫ్ క్యాండీ...' అంటూ సజెస్టివ్ లుక్సివ్వటంలో... ఆడపిల్లల్ని పెంపుడు చిలకల్లా వెంట తిప్పుకోవటంలో... అతనికతనేసాటి.

పైగా చేతులారా సంపాదించే తెలితేటలు అతని అందానికి ఎస్సెట్.

అతని సాయంత్రాలన్నీ... రసభరితమైనవి సుఖాలను ఆరోహణావరోహణ క్రమంలో పిండుకుతాగాలని ప్రబోధించి... అతన్నో టోర్నడోని చేసి చిలిపిగా నవ్వేవి...

ఆడపిల్లని చూస్తే పిచ్చి... వెర్రి వగైరాల్తో సహా సర్వరోగాలూ అంటుకుంటాయని ఖచ్చితంగా తెల్సుగానీ...

ఇలా ఆడపిల్ల అందం ఆహ్లాదాన్నిస్తుందని మాత్రం ఆమెని చూసాకే తెల్సిందతనకి.

'చంద్రద్యుతి... సార్థక నామధేయురాలు.

అసలింతకీ వచ్చిన చిక్కేంటంటే... అప్పటివరకూ అతనికి పరిచయమున్న ఆడపిల్ల లంతా వైల్డ్... వెట్ అండ్ వండర్‌ఫుల్ బ్రాండ్‌కి చెందిన వారు. లైన్లోకి తేవడానికి ఒళ్ళొంచి కష్టపడాల్సిన అవసరమే కలగలేదతని కింతవరకూ.

ఓ ఆడపిల్లకి దగ్గరవ్వాలంటే, ఆ పిల్ల అభిరుచు



లూ గట్రా తెల్సుండాలనే విషయం ఆమె ద్వారానే తెల్సొచ్చిందతనికి.

అసలాడపిల్లల ప్రపంచంలో అమ్మానాన్నల ఆప్యాయతలూ... తోబుట్టువుల ఆత్మీయతా.. సాహిత్యాభిలాషలూ... వంటివుంటాయని...

అతను పుట్టిపెరిగిన కల్చర్...

ఐశ్వర్యమూ...

స్నేహాలూ... ఏవీ చెప్పకపోవటంతో...

మొదట్లో వింతగా చూస్తూ ఆమె భావోద్వేగాన్ని అవసరార్థం ఎంప్టీ గుండెతో 'ఫీలవు' తుండేవాడు.

అప్పట్లో మరతని ధ్యేయం జస్ట్ టు హావిటాఫ్ విత్ హర్.

వన్ నైట్ స్టాండ్ అంతే.

తర్వాత్తర్వాత...

ఎందుకో...

ఎప్పట్లా...

ఆమెపట్ల మనసు ఇండీసెంట్ ప్రపోజల్స్ పంపటం మానుకుంది!

ఆ స్థానంలో...

శాశ్వతత్వానికి సంబంధించినదాన్ని దేన్నో అపురూపంగా గుండెలో దాచేస్కుని అమరత్వాన్ని పొందాలనే తపన శాఖోపశాఖలుగా విస్తరించటం మొదలైంది.

కాబట్టేనేమో...

మొదట్లో పొందిగ్గా ఉండే చీరకట్టులో ఆమె నిలువెత్తు లషస్‌బాడీని చూట్టానికి నిర్మోహమాటంగా కళ్ళెంత కోసుకునేవాడో...క్రమేణా ఆమె కళ్ళల్లో కళ్ళు కలిపేందుకంతగానూ జంకుమొదలైందతన్లో.

బికాజ్ దేకాస్ట్‌లవ్ స్పెల్స్.

★ ★ ★

ఓ అమ్మాయి నునుసిగ్గుల్తో టేబిల్ డిన్నర్కి ఆహ్వానం పలకటం...

ఆ ఆహ్వానాన్ని మన్నించటం...

అనేకానేక విషయాల్లానే అదీ మొదటిసారే అతని జీవితంలో.

ఆహ్వానానికిగల కారణం అతనడగలేదుగానీ ఆ సాయంత్రం ఆమె ఇంటికి చేరేముందు, సిటీలోని అతిపెద్ద నగల షాపులో...

ఎన్నడూలేంది దాదాపు గంటపైగానే గడిపాడు.

★ ★ ★

బాల్కనీలో... ఎంతసేపట్నుంచీ అతని నిరీక్షణలో ఉందోమరి. కారుదిగి కాలింగ్‌బెల్పై వేలానించేడో లేదో మెయిన్‌డోర్ తెరిచి చిరునవ్వుతో పక్కకి జరిగినిల్చుంది.

ఆమె కళ్ళలో శతకోటి ప్రేమానురాగాలు విరాజిల్లుతోన్నాయి.

ఇసాక్‌ను ఓరగా చూస్తున్న రెబెకాని చెక్కి శిల్పి బెంజానీ ఎంతగా ధన్యుడయ్యాడో...

ఆమెనా క్షణం కళ్ళారా చూసిన తనూ అంతగానే ధన్యుడయ్యాడన్పించింది!

## భయం

ఆపరేషన్ థియేటర్లో పేషంటు అడిగాడు డాక్టర్ని.

"ఆపరేషన్ చేయించుకునే నేను బాగానే ఉన్నాను. మీరేమిటి డాక్టర్ అలా వణికిపోతున్నారు"

"నీకేం హాయిగా పడుకుని ఉన్నావ్... బ్రతికి ఉన్నవాడికి ఆపరేషన్ చేయడమంటే మాటలా?"

-కె.వి.మధుసూదనరావు,కాకినాడ.

మగాడికి స్త్రీలో కావల్సింది... అందమొక్కటే కాదు. ఇంకా చాలా... చాలా...! ఆ 'చాలా' ఏమిటో ఆమెని చూస్తుంటే మాత్రమే అవగతమౌతున్నాయి.

జపనీస్ ఆర్టాఫ్ కార్వింగ్ వెజిటబుల్స్‌లో ఆమె ఎక్స్‌పర్టని చూస్తేనే అర్థమై పోయిందతనికి.

నోరూరించేలా డెకొరేట్ చేసిన సేలడ్స్...

పద్ధతిగా అమర్చి ఉన్న నైవ్స్, కట్లెరీ, స్పూన్స్, ఫోర్క్స్... వీటన్నిటికంటే కూడా...

కలర్‌ఫుల్‌గా, ఆర్టిస్టిగ్గా దిద్దిన సాంప్రదాయపు మెరుగులు... పైగా...

షీ నోస్ ద ఆర్డరాఫ్ సర్వీస్...

యంగ్ బిఫోర్ ద ఓల్డ్ అండ్ డ్రై బిఫోర్ ద స్వీట్.

'ద మోస్ట్ ఎలిగెంట్ మీల్ ఐ హేవెంట్ హాడిన్ మైలైఫ్ సో ఫార్.'

ఆమె రసజ్ఞతకు ముగ్ధుడయ్యాడు.

అనుబంధం పెరుగుతూన్న కొద్దీ ఆమె శతపత్రసుందరిలా సౌరభాలు విరజిమ్ముతోంది.

★ ★ ★


అతనునోరు తెరిచి అడక్కుండానే కోరికను ఆమె ఎదుట పరచాడు.

ఆమె నునుసిగ్గులతెరలో... ఇష్టాన్ని చెప్పకుండానే స్పష్టం చేసింది...

మనసుకో భాష ఉంటుందనేది ఆ క్షణం అతన్నేర్చుకున్న మరోపాఠం.

అతనికి తెలీకుండానే కారుని బంజారాహిల్స్‌లోని తన అపార్ట్‌మెంట్ ముందాపాడు.

అతని జీవితంలో అనేకమంది, ఆడపిల్లలున్న మాటనిజమే. కానీ ఆ పరిచయాలన్నీ బ్రీఫ్ ఇంటర్ లూడ్స్ మాత్రమే.




కె.భగవాన్ రెడ్డి, కార్టూనిస్ట్, మార్టేరు - 534 122, పశ్చిమ గోదావరి - జిల్లా.

ఏ పిల్లకీ తన ఆలోచనల్లో... ఊహల్లో ప్రత్యేక స్థానాన్ని కల్పించాల్సిన అవసరాన్ని అతనేనాడూ ఫీల వ్వలేదిన్నాళ్ళూ. అలాగే తన పర్సనల్ బెడ్రూం విషయంలో కూడా.

అందుకే ఇంట్లో ఎప్పుడున్నా ఒంటరిగానే గడుపుతాడు. మరలాంటిది ఆవేళ ఆ అమ్మాయి నెందుకు అక్కడికి తీసుకొచ్చాడో అర్థంకాక చాలాసేపు సతమతమయ్యాడు.

★ ★ ★

"భయమేస్తోందా?"...

చంద్రకిరణమేదో చందనచర్చకి పూనుకున్నంత ముద్దుముద్దుగా ఉందతని లాలన. అదేదో అతనికే కొత్తగా... గమ్మత్తుగా ఉంది.

"నువ్వుండగానే"...

ఆమెలోని సిగ్గు అంతకంటే ఎక్కువ మాట్లాడ నివ్వలేదామెని.

నిజానికా సిగ్గే శృంగారోద్దీపనమై...

మనసుని మైమరపించి...

ఆ అందాలసీమలో...

అతన్నారాత్రి ఎక్స్‌ప్లోరర్ని చేసి వదిలింది!

★ ★ ★

"థ్యాంక్యూ వెరీమచ్..." భావసంపదల్నిచ్చే సొగకళ్ళల్లో... కొండంత అలసట... నిద్ర!

స్మృతుల సుగంధాల్లో తడుస్తోన్న వాడల్లా తుళ్ళిపడ్డాడు.

దివ్వెలనీడల్లో... చీకటిపొదల్లో... ప్రియమారా యవ్వనం ప్రియుడికిచ్చేసి... కొసరుగా కృతజ్ఞత లెందుకో అతని కర్థం కాలేదు.

"వాట్‌ఫర్?"... ఇంకాస్త గుండెల్లోకి లాక్కున్నాడు.

"టుమేక్ మి ఫీల్ ఎవ్రీఇంచ్ ఏ ఉమన్"... గుసగుసగా చెప్పిందామె.

ఆమెతో పెరిగిన సాన్నిహిత్యానికి ఆ కాంప్లిమెంట్ పంచ్‌లైన్.

ఓ మనిషిని ఇష్టపడటంకంటే... ఆ ఇష్టాన్ని ఆ మనిషి గుండెలోతుల్ని తాకేలా చెయ్యగలగటమే

**మొదట్లో పొంధిగ్గా ఉండే చీరకట్టులో ఆమె నిలువెత్తు లషస్‌బాడీని చూట్టానికి నిర్మొహమాటంగా కళ్ళెంత కోసుకునేవాడో...క్రమేణా ఆమె కళ్ళల్లో కళ్ళు కలిపేందుకంతగానూ జంకుమొదలైందతన్లో.**

'ఓహ్. షీ ఆల్సో నోస్‌దట్ షీ మస్ట్ నెవర్

క్లోజ్ హర్ హార్ట్ టు హూమ్ షి ఓపెన్డ్ హర్ లిప్స్...

ప్రతిసారీ... ఓ అమ్మాయితో ఎఫైర్ ముగిసాక ఆమెకోసం పే చేసిన బిల్స్‌ని లెక్కకట్టడం అతనికో సరదాగా ఉండేది.

ఆ డబ్బు ఆ పిల్ల పంచిన సుఖాల ఖరీదు. తిన్నగా చెప్పాలంటే అదామె రేటుగా భావించి మరుక్షణం ఆవిషయం మరిచిపోయేవాడు.

మరీపిల్ల సంగతో... ఆమె పంచిచ్చిన ఆనందం వెలకట్టలేనిది. ఆమె మృదువుగా తిరస్కరించిన డైమండ్స్ పొదిగిన బ్రేస్‌లెట్ కళ్ళముందు మెదిలింది.

నిజమే... ఆమె కివ్వతగ్గ బహుమతి కానేకాదది.

'హౌ స్టుపిడాఫ్‌మి.' విసుగేసింది తనమీద తనకే.

ఆమె గురించి ఆలోచించిన ప్రతిసారీ... అమృతాన్ని రుచిచూసిన భావమేదో నిలువెల్లా తడుముతోంది.

ఎవరో చెప్పినట్లుగా. 'షీ ఈజె సీజనాఫ్ మిస్ట్స్ అండ్ మెలో‌ఫ్రూట్ ఫుల్‌నెస్.'

అన్నాళ్ళుగా అస్పష్టంగా కదిలి మెలితిప్పిన భావానికి ఒక్కసారిగా రూపం వచ్చినట్టనిపించిందతనికి.

యస్... ఐలవ్ హర్...

అండ్ ఐ నీడ్ హర్ ఫరెవర్.'

అలా అనుకున్నాక చిత్రంగా గాఢనిద్ర పట్టేసింది!

★ ★ ★

"ప్రపంచం మరోపది సెంచరీలు ముందుకు వెళ్ళనీ... అభివృద్ధి వెర్రితలలు వేయనీ... ప్రళయ మొచ్చి సమస్త జగత్తు ఊడ్చుకుపోనీ... మరింకేమైనా గానీ... ఆనాటినుండీ... ఏనాటికైనాసరే మగాడి వీక్ పాయింటెప్పుడూ ఒక్కటే... అదేంటోతెల్సా?..."

"స్త్రీ కావచ్చు"...

"ఉహూ... స్త్రీ కాదు.. ఆమెలోని స్త్రీత్వం... యస్... ఫెమినిన్టీ... ఎందుకో తెల్సా? అది మగాడి ఆహాన్ని కొన్నివేల జన్మలకు సరిపడా సంతృప్తిపర్చి జోకొడ్తుంది గనుక! కావాలంటే చూడూ... ఎవరు కాదనేందుకూ వీల్లేని, తిరుగులేని ఋజువిదిగో"

పయ్యెదచాటుగా... పయోధరంపై బరువుగావాలి చిరుశబ్దాల్తో కమ నీయపు సంగీతాన్ని సృష్టిస్తోన్న మంగళసూత్రాల్ని అరచేతిలోకి తీస్కుంటూ ప్రియసఖితో అంటోందా అమ్మాయి.

ఆఫ్‌కోర్స్...


ఆమె...

అందమైందీ,

అద్భుతమైందే కాదు...

బ్రతకనేర్చింది కూడా.

★




కోగంటి విజయలక్ష్మి, ప్లాట్ నం.38, పాండురంగపురం, విశాఖపట్నం - 530 003.